

## 'అన్నమయ్య' వరద బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమయ్య వరద బాధితులను వెంటనే ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ డిమాండ్ చేశారు. సోమవారం అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం సొంత జిల్లాలో అన్నమయ్య డ్యామ్ ఆనకట్ట తెగి ఊళ్లకు ఊళ్ళు కొట్టుకుపోయి అపార ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగి రెండు సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. ఈ చేతకాని, చేవలేని ప్రభుత్వం ప్రజలకు చేసింది మాత్రం సూన్యమని ధ్వజమెత్తారు. బాధితులకు సాయంగా మొదటి నుంచి ఆదుకుంది ఒక్క జనసేన పార్టీ మాత్రమే అని గుర్తుచేశారు. ఇకవైసి ప్రభుత్వ వైఖరి చెవుటోడి చెవిలో శంఖం ఊదినట్టు ఉందన్నారు. బాధితులను ఆదుకోవాలని వైసిపి ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు పలుమార్లు విన్నపాలు చేసినప్పటికీ బాధితులను పట్టించుకోలేదని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని పేర్కొన్నారు. తక్షణమే వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, లేని పక్షంలో రోడ్డులెక్కి ఉద్యమించడానికి సైతం జనసేన పార్టీ వెనకాడబోదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రూ.26 వేల జీతం ఇవ్వాలి
- డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మె
- సిడిపిఒలకు నోటీసులు అందజేత



రాజంపేట : సిడిపిఒకు సమ్మె నోటీసులు అందజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నిరసిస్తూ డిసెంబర్ 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె బాట పట్టనున్నట్లు అంగన్వాడీలు తెలిపారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు యూనియన్ల ఆధ్వర్యంలో ఈ సమ్మె జరగనున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించి సిడిపిఒ సుజయ మణికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు విజయ, ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, వేతనాల పెంపుతో పాటు సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం మన రాష్ట్రంలో కూడా అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని పేర్కొన్నారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలన్నారు. అప్పటి వరకు మినీ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రధాన కార్యకర్తలతో సమానంగా వేతనాలు ఇవ్వాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలని, ఆఖరి వేతనంలో 5 శాతం పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించి, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని చెప్పారు. అంగన్వాడీ వ్యవస్థలు రాజకీయ జోక్యం అరికట్టాలని, విధులలో మరణించిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల అద్దె బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. 2017 టిఎ బిల్లులతోపాటు పెండింగులో ఉన్న ఇతర బిల్లులు కూడా త్వరితగతిన చెల్లించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందజేయాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని, మూడు యాప్లను రద్దు చేసికే యాప్ విధానం ద్వారా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఈశ్వరమ్మ, విజయ, శివరంజని, అమరావతి, మమత, లావణ్య, వనిత, సునీత, రాజేశ్వరి, ఇంద్రావతి, ఇందుమతి పాల్గొన్నారు. అంగన్వాడీల ఆందోళనకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి సంఘీభావం తెలిపారు. **రైల్వేకోడూరు** : డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎన్.శ్రీరమాదేవి, ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి తెలిపారు. ఐసి డిఎస్ అంగన్వాడీలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు గ్రాడ్యుటి పెన్షన్ అమలు ఇతర సమస్యల పరిష్కారం కాకపోవడంతోనిరవధిక సమ్మె నోటీసులు గ్రేడ్ వన్ సూపర్వైజర్ ప్రవల్లికకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు జి.పద్మావతి పాల్గొన్నారు.

# మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం : కలెక్టర్

ప్రజాశక్తి - సంబేపల్లి (రాయచోటి)

సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లెలో జగనన్న లే అవుట్‌ను ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ గిరీష తెలిపారు. సోమవారం సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లెలోని జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సౌలభ్యం, సౌకర్యం కోసం నియోజకవర్గంలోని జగనన్న లేఅవుట్ కాలనీలో 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడం బహుశా రాష్ట్రంలోనే ఇదే ప్రథమం అన్నారు. విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు నిమిత్తం స్థలం కేటాయించిన ఐదు నెలల్లోగా ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అనుకున్న మేర లక్ష్యాలను సాధించడంలో విద్యుత్ శాఖ బాగా పనిచేస్తోందన్నారు. వ్యవసాయ, వినియోగదారుల కనెక్షన్లకు సంబంధించి స్పందనలో ఏవైనా అర్జీలు వచ్చిన వెంటనే విద్యుత్ శాఖ వారు స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆశయాలను సఫలం చేసేలా మరింత బాగా పనిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. మున్సిపల్ శాఖ పరిధిలో ఈ కాలనీలో ఏర్పాటు చేసిన 1000 వీధిలైట్లను కూడా ప్రారంభించారు. రాయచోటి పట్టణం, జగనన్న కాలనీలలో అన్ని వసతుల ఏర్పాటుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ లేఔటును ఒక మంచి మోడల్ కాలనీగా రూపొందించడానికి తన వంతు పూర్తి సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రాయచోటి రెస్కో లో ఉన్నప్పుడు ఒక లైన్ లాగాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవని, ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చుకోవాలంటే ఎద్దుల బండిలో తెచ్చేవారు అన్నారు. ఇప్పుడు దాదాపుగా అడిగిన ప్రతి రైతుకూ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టగలుగుతున్నామని తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో 15 వేల కనెక్షన్లు ఉంటే వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 6 వేలకు పైగా కనెక్షన్లు ఇవ్వగలిగామన్నారు. పట్టణంలోలో వోల్టేజి సమస్య ఉంటే దాదాపు 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు 71, 315 కెవి ఉపకేంద్రాలు రెండు ఏర్పాటు చేశారన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో ఇళ్లపై నుంచి వెళుతున్న 33 కెవి లైన్లను రాబోయే రెండు నెలల్లోపు మార్చామన్నారు. దెబ్బతిన్న వందల పోల్స్‌ను మార్చినట్లు తెలిపారు. రాబోయే రోజులలో మరొక పది ఉప కేంద్రాలను ఏర్పాటుకు కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో ఇండోర్ ఉంటే బాగుంటుందని కోరారు. కలెక్టర్ సూచనల మేరకు స్థలాలను కూడా గుర్తించామన్నారు. అరవీడు, చీమలచెరువు పల్లెలలో స్థలాలను కూడా స్వాధీనం చేశారని, వీటన్నిటిని త్వరగా పూర్తిచేసేందుకు చొరవ చూపాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ఎంపిపి నాగలక్ష్మి, జడ్‌పిటిసి జి.కవిత, ఎంపిటిసి డి.రాజకుమారి, సర్పంచ్ పి.అలివేలమ్మ, విద్యుత్ శాఖ డిఇ చంద్ర శేఖర్‌రెడ్డి, ఒఎస్‌డి శ్రీనివాసులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**ఆటోనగర్ ఏర్పాటుకు కృషి :** ఆటో నగర్ ఏర్పాటుకు కృషి చేయాలని కార్మికులతో కలసి కలెక్టర్ గిరీషకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి విన్నవించారు. పట్టణంలో 250 మందికి పైగా ఆటో మొబైల్ కార్మికులు పనిచేస్తున్నారని, వారికి జాతీయ రహదారి ప్రక్కనే అనువైన పది ఎకరాల స్థలాన్ని ఇవ్వాలని కోరారు. ఇందుకు కలెక్టర్ స్పందించి ఎపిఐఐసి ద్వారా స్థలం అందేలా సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

## అర్హులైన వారికి 1బి ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని గొల్లపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 427-బి-2బిలో 2.27 ఎకరాల భూమికి తయారు చేసిన దొంగ 1బి రద్దు చేసి, ఆన్‌లైన్‌లో తొలగించి అర్హులైన వారికి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం బాధితులతో కలసి తహశీల్దార్ రఫిక్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోళ్ళపల్లి రెవెన్యూ గ్రామం సర్వే 427-బి-2బిలో 28 మంది హక్కు దారులుగా ఉన్నారని తెలిపారు. అందులో నలుగురికి ఆన్‌లైన్ 1బి పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేశారన్నారు. ఇవేమీ పరిశీలించకుండా రెవెన్యూ అధికారులు దొంగ 1బి సృష్టించి ఆన్‌లైన్ చేశారని తెలిపారు. పెద్ద కోనప్ప పేరుతో 1273 ఖాతా నెంబరు సృష్టించి 2.27 ఎకరాల భూమికి 1బి ఇవ్వడం వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న దళితుల ద్రోహం చేయడమేనన్నారు. తహశీల్దార్ స్పందించి రికార్డులను పరిశీలించి పెద్ద కోనప్ప పేరుతో మంజూరు చేసిన 1బిని పూర్తిగా తొలగించి, హక్కు దారులుగా ఉన్న అందరికి 1బి మంజూరు చేయాలని పేర్కొన్నారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.నారాయణ, రమణ, శంకర, వీరప్ప, గంగాధర్, రెడ్డప్ప, వెంకటరమణ, మల్లికార్జున, శేఖర, రామ్మూర్తి, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు వాహనాలకు వేలం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

వివిధ కేసులో పట్టుబడిన ఆరు వాహనాలకు మంగళవారం ఉదయం 11 గంటలకు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో వేలం పాటను నిర్వహిస్తున్నట్లు బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనవచ్చునన్నారు. వాహనాలు చూడాలనుకునేవారు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి చూడవచ్చునన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- కలకడ

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ లోని చిత్తూరు -కర్నూలు జాతీయ రహదారిపై ఉన్న శ్రీనివాస కాంప్లెక్స్ నందు కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉండే ముందుకు నడిపించవలసిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచి వచ్చే ఎన్నికలలో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే ఆశ్రయంగా పెట్టుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు .పార్టీకి కార్యకర్తలు అండదండగా ఉండి పార్టీని బలోపేతం చేయడంలో కీలకమైన పాత్ర వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీల వారీగా కార్యకర్తలను పిలిచి సమావేశం ఏర్పాటు చేసుకొని వారి సమస్యలను విని వాటిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలు గా ఉండి బలోపేతానికి ప్రతి కార్యకర్త నడుం బిగించి ముందుకు నడపవలసిన బాధ్యత ఉందని తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి, మండల సచివాలయ చైర్మన్ మోహన్ రాజనాయుడు, వైస్ ఎంపిపి ఈశ్వర్ నాయుడు, ప్రత్యేక ఆహ్వానితులు జీవి కిషోర్, ఎంపిటిసిలు, సర్పంచ్లు ,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

# కార్మిక, కర్షక ధర్నాను జయప్రదం చేయండి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సంయుక్త కిసాన్ మోర్చ పేరుతో కార్మిక, కర్షక, ఉద్యోగ ప్రజానీకం సమస్యలు పరిష్కరించాలని కార్పొరేట్ల నుంచి దేశాన్ని కాపాడాలని ప్రజసంపదను అన్ని వర్గాల ప్రజలకు సమంగా పంచాలని విజయవాడ కేంద్రంగా ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించబోయే రెండు రోజుల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు పిలుపు నిచ్చారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి అధ్యక్ష్యతన రైతు కార్మిక వ్యవసాయక కార్మిక జిల్లా వ్యాప్త సన్నాహక సమవేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మీద అన్ని రకాల వస్తువులు, సరుకుల భారాలు పెంచుతూ వారినడ్డి విరుస్తోందని పేర్కొన్నారు. కార్పొరేట్లకు ఆదాయం సమకూర్చే పనిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలు మూసివేసి పేదరికం, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి చావులు, రైతుగిట్టుబాటు ధర ఇవ్వక ఆత్మహత్యలకు కారణమవుతూ పరిపాలన చేయటం దుర్మార్గమన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు ప్రవేశపెట్టే నిర్ణయం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులహక్కుల చట్టాలను అమలు చేసి జీతాలు పెంపు పర్మినెంట్ చేయాలన్నారు. అభివృద్ధి పేరుతో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ తెచ్చి చిన్న వ్యాపారస్తుల కడపుకొట్టడాన్ని వ్యతిరేకించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం 200 రోజులకు పెంచాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం వెంకట్రామరెడ్డి, వి.రంగారెడ్డి, యస్.రామచంద్ర మాట్లాడుతూ ప్రజా వ్యతరేక విధానాలు అవలంభించే ప్రభుత్వాలకు బుద్ధిచెప్పే విధంగా 27, 28న ధర్నాకు అన్నమయ్య జిల్లా నుంచి కార్మికులను వ్యవసాయ కార్మికులను ఉద్యోగులను చిన్న మధ్యతరహా వ్యాపారస్తులను సమీకరించి రెండు రోజుల ధర్నాను జయప్రదం చేస్తామన్నారు. ధర్నాకు సంభందించిన బుక్లెట్స్ విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.వెంకట్రామయ్య ఎస్. ఓబులమ్మ, ఎస్. మెహరున్నీసా అంగన్వాడీ జిల్లా కోశాధికారి పి. బంగరుపాప. ఖాజాబి మున్సిపల్ జిల్లా కోశాధికారి యం. వెంకట్రమన చేన్నయ్య సిద్ధయ్య గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు బి. శేఖర నాయక్ హమాలీ సంఘము నాయకులు మాదవయ్య ఆశా వర్కర్ల సంఘం జిల్లా కోశాధికారి ముంతాజ్, రమాదేవి, సత్య, వాణి, కవిత అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

# తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి : గిరీష



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

ప్రజాశక్తి - రాయచోటి

వర్షాభావ పరిస్థితులతో నియోజకవర్గంలోని గ్రామాలలో నెలకొంటున్న తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాయచోటి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం, జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనుల ప్రగతిపై పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ విభాగాలలో చేపడుతున్న అభివృద్ధి పనులుపై ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో 1200 పల్లెలున్నాయన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల తాగునీటి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సమస్యల తీవ్రతను బట్టి ఎ, బి, సి కేటగిరీ లుగా పనులను విభజించుకుని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. వాటర్ గ్రిడ్ పనులకు సంబంధించి టెండర్ అయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతుందన్నారు. తాగునీటి పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించక పోవడంతో, మిగతా అభివృద్ధి పనులును చేయడానికి ముందుకు ఎవ్వరూ రావడం లేదని అధికారులు తీసుకువచ్చారు. మాధవరంలో డ్రెయినేజీ పనులు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా బిల్లులు ఎందుకు చెల్లించలేదని, కారణాలు ఏమిటని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులును ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎస్‌డిఎఫ్ నిధులు లాప్స్ అయితే ఇఓటిని త్వెఇ్ఇ రాష్ట్ర ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గడప గడప కు మన ప్రభుత్వం పనులలో వేగం పెంచాలన్నారు. లక్కిరెడ్డిపల్లె పట్టణంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పంచాయతీ రాజ్ పనులపై కూడా ఎమ్మెల్యే ఆరా తీశారు. రాయచోటి నియోజక వర్గంలో గ్రామ సచివాలయాలు 70కు గాను 66, రైతు భరోసా కేంద్రాలు 65కు గాను 60, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు 52 కు గాను 40 భవనాలు పూర్తయ్యాయని చెప్పారు. దుద్యాల, పెమ్మాడపల్లెలలో త్వరితగతిన భవనాల నిర్మాణాలను పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి నిధులుతో చేపట్టిన రామాపురం బస్ స్టేషన్ నిర్మాణాలపై ఆరా తీసి డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బిల్లుల చెల్లింపులలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులకు కలెక్టర్ హెచ్చరించారు. ఎంపీ ల్యాడ్స్ పనులలో కూడా బిల్లుల చెల్లింపులలో ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై ఎక్కడ ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపుల నివేదికలును ఆయన పరిశీలించారు. బిల్లుల చెల్లింపులలో నివేదికలే పనితీరు తెలియజేస్తాయని చెప్పారు. అత్యవసర పనులుకు నిధుల మంజూరు విషయంలో వెనకాడవద్దన్నారు. రూ 5 లక్షల నిధులకు పైబడి కార్యక్రమంలో డిఇ వెంకట్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇలు శ్రీనివాసులు రెడ్డి, ఆయా శాఖల మండల ఇంజినీరింగ్ అధికారులు, స్టేట్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో జ్ఞానాంబిక విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-మదనపల్లె :** స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఇంటర్ యూనివర్సిటీ స్థాయి కరాటే, జూడో, బాక్సింగ్, తేక్వాండో పోటీలలో పాల్గొని ఆరు బంగారు, ఐదు వెండి పథకాలు సాదించారని కారస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంఎస్‌సి చదువుతున్న ఎస్.మహమ్మద్ యాసీన్ బాక్సింగ్‌లో బంగారు పథకాన్ని 75 నుండి 80 కిలోల విభాగంలో బంగారు పథకాన్ని సాదించారు. తృతీయ సంవత్సరం బిసిఎ చదువుతున్న బాబా ఫకృద్దీన్ తేక్వాండోలో 80 కిలోలు, కరాటే 84 కిలోల విభాగంలో రెండు బంగారు పథకాలను, రెండవ సంవత్సరం ఎంపిసిఎస్ చదువుతున్న జగదీష్ తేక్వాండో 54 కిలోల విభాగంలో బంగారు పథకాన్ని, కరాటేలో మూడవ సంవత్సరం బికాం చదువుతున్న చాణుక్య 84 కిలోల విభాగం కరాటేలో బంగారు పథకాన్ని, తేక్వాండోలో వెండి పథకాన్ని, మూడవ సంవత్సరం బిసిఎ చదువుతున్న ఫరూక్ కరాటే కట్టాస్‌లో బంగారు పథకం, తైక్వాండోలో వెండిపతకం సాధించారు. మొదటి సంవత్సరం బికాం చదువుతున్న సి.నిఖిల్ జూడో 66 కిలోల విభాగంలో వెండి పథకాన్ని సాదించారు. రెండవ సంవత్సరం బిజడ్‌సి చదువుతున్న అబ్దుల్ వదుద్ 80 కిలోల విభాగం తేక్వాండోలో వెండి పథకం సాధించారు. వీరిని కరెస్పాండంట్ ఆర్.గురు ప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్.రమాదేవి, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న రాటకొండ గురుప్రసాద్



అర్జీదారులతో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

## స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

స్పందన ఆర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జగనన్నకు చెబుదాం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. అర్జీల స్వీకరణలో జాయింట్ కలెక్టర్‌తో పాటు కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డిఆర్ఒ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, స్పందన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో నిర్ణీత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించక పోతే మళ్లీ అవే సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

ప్రజాశక్తి - గాలివీడు

స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంస్థాపకులు, మొదటి అధ్యక్షులు, సహకార వేత్త ఎం. పక్కిరా రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ ఎం. వేదమూర్తిరెడ్డి, డిసిసిబి మేనేజర్ సి.వి.నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి యధుభూషణ్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె

కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని బిఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ 2008వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎగువ కురవంకలో నివసించు పేదలకు ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అందరూ ఇండ్లు కట్టుకొన్నారని, అప్పటి నుండి ఇళ్లలో చేరిన వారికి ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని పేర్కొన్నారు. కాలనీకి రోడ్డు వీధి లైట్లు కూడా నెలలు కొద్ది తాగు నీరు రావడంలేదన్నారు. కాలువలు చాలా దుర్భరమైన పరిస్తితి ఉన్నాయన్నారు. ఈ కుటుంబాలు ఎదుర్కొంటున్నాయన్నారు. కాలనీకి చెందిన సుమారు 350 కుటుంబాల భూభాగం కోళ్ళబైలు గ్రామానికి వస్తుందని అధికారులు చెప్తున్నారని తెలిపారు. కానీ వారి ఓట్లు పొన్నూటిపాళ్యం పంచాయితీలో ఉన్నాయని చెప్పారు. ఈ కారణంతో కాలనీలో ఏలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. ఇన్‌ఛార్జి ఎఓకు సమస్యలను తెలియజేస్తే సత్వరం పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అనంతరం 20 రోజుల లోపల వసతులు కల్పించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్‌పి మదనపల్లి అధ్యక్షులు రమణ, జిల్లా ఇన్‌ఛార్జి బాలాజీ, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మహేష్, ప్రశాంత్‌రెడ్డి, మోహన్, హరి, కాలనీకి చెందిన మహిళలు కాలనీ వాసులు పాల్గొన్నారు.




రాస్తారోకో చేస్తున్న బిఎస్‌పి నాయకులు, కాలనీ వాసులు



ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న జగన్‌మోహన్‌రాజు

## మౌలిక వసతుల కల్పనలో విఫలం : 'చమర్తి'

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

సామాన్య ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎగువగడ్డ ప్రాంతంలో ఆయన పర్యటిస్తూ ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను అంటూ అనేక రకాలుగా పేదల నడ్డి విరుస్తూ పన్నులు రాబడుతున్న వైసిపి ప్రభుత్వం కనీసం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయలేని దీనస్థితిలో ఉందని విమర్శించారు. ఇటీవల సుద్దగుంతల ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడం వలన విద్యుదాఘాతానికి గురై పారిశుద్ధ్య కార్మికుడు మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ లేదా కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

**'చమర్తి'కి సన్మానం**

పట్టణంలోని జగన్‌మోహన్‌రాజు క్యాంపు కార్యాలయంలో శవనవారిపల్లె గ్రామ పంచాయతీ సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు ఆధ్వర్యంలో జగన్మోహన్‌రాజును శాలువాతో సత్కరించి, గజమాలతో ఘనంగా సన్మానించారు. నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి కార్యకర్త బాధ్యతను భుజస్కంధాలపై వేసుకొని పార్టీ కోసం కలిసికట్టుగా గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం జెండాను నిలబెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, యువ నాయకులు చంద్రబాబు నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, ఎంపిటిసి సురేష్, ఉప సర్పంచ్ మహేష్ నాయుడు, నారాయణ నాయుడు, వెంకట నరసయ్య, గంగాధర్, రాజా, సుబ్బరాయుడు, అంజి, పాపయ్య, వెంకటాద్రి, రవీంద్ర పాల్గొన్నారు.

## 104 సేవలను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి- కలకడ :** మండలంలోని ప్రజలు 104 సేవను ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలని ఎర్రకోటపల్లి వైద్యాధికారి యంవి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఎర్రకోటపల్లి పిహెచ్‌సిలో ఆయన ఆధ్వర్యంలో ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం సచివాలయం కదిరాయచెరువులోని బొంతలవారిపల్లిలో జరిగినది. 104వాహనం అధికారి ప్రవీణ్ కుమార్ ఆపరేషన్ ఎగ్జిక్యాటివ్ పాల్గొన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ అసంకరమైన వ్యాధులు అనగా అధిక రక్తపోటు, మధుమేహన వ్యాధుల గురించి వివరించామన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ జయరామయ్య ఆరోగ్య కార్యకర్త సూపర్ వైజారు రెడ్డమ్మ, శివప్రసాద్. ఎంఎల్‌హెచ్‌పి ఎస్.లావణ్య 104 డేటా ఎంట్రీ రోజా పైలట్ ఏ రమేష్ బాబు, ఆశా కార్యకర్త బి.కుమారి, సుజాత, అంగన్వాడీ కార్యకర్త కె.సరోజమ్మ పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి-పీలేరు :** జిల్లాలో ఖరీఫ్ రైతులతో పాటు రవి సీజన్ రైతుల సమస్యలను కూడా పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె. పరశురాం జిల్లా కలెక్టర్ గిరీషను కలిసి కోరారు. వ్యవసాయ సలహా మండలి సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన సోమవారం మొదటిసారి కలెక్టరేట్లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అలాగే జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.చంద్రా నాయక్‌ను కూడా ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు. అదేవిధంగా రైతుల సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకు వెళ్ళాడు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కాలనీ చిన్న, అక్కులయ్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ప్రజాశక్తి - బి.కొత్తకోట**

కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైసిపి పట్టణం అధ్యక్షులు సిఆర్ చిన్నికృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఒకటో సచివాలయంలో నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒకటవ సచివాలయంలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.35.38 కోట్ల మేర లబ్ది చేకూరడమైందన్నారు. వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాష మాట్లాడుతూ ఇచ్చిన హామీలల్లో ఇప్పటికీ 98 శాతం నెరవేర్చారని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ జి.ఎం.చాంద్ఃబాషా, టి.జనార్ధన్, అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, వెల్ఫేర్ మౌలా, విఆర్ఓ అమర నారాయణ, కన్వీనర్లు అంజమ్మ, హరికృష్ణ పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించండి : ఎంపిపి

**ప్రజాశక్తి తంబళ్లపల్లి :** మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేసి మండలాభివృద్ధికి సహకరించాలని ఎంపిపి అనసూయమ్మ కోరారు. ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారము మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమస్యలను గుర్తించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. సమావేశంలో ఎంపిడిఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ శ్రీనివాసులు, మండల ప్రత్యేకమైన చిన్న రెడ్డి, సింగల్ విండో చైర్మన్ భార్గవ్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జమాల్ బాషా, వైఎస్ ఎంపిపి కరీం, కోటిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, ఎంపిటిసిలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రకటన నోటీసు

ఇందుమూలముగా మా కక్షిదారుడైన శ్రీ గుండ్లూరు హుస్సేన్ పీర్ S/o మఖ్బూల్ సాహెబ్ తరపున యావన్మంది. ప్రజలకు తెలియజేయడమేమనగా, క్రింద తెలిపిన షెడ్యూలు S.No. 536/1-బి, భూమి మొత్తం Ac. 4.13 సెంట్లులో రెండు ఎకరాలు గుండ్లూరు ఖాదర్ హుస్సేన్ అతని కుమారులైన 1. గులాం రబ్బానీ 2. జీలానీ బాషా 3. సాదిక్ అలీ వీరు నలుగురు కలిసి మా కక్షిదారునికి తేది. 30/11/2011 న విక్రయపత్రము రాసి ఇస్తూ పొసిషన్ కూడా ఇచ్చినారు ఇదే భూమి లో Ac.0.021/2 సెంట్లను జి.ఖాదర్ హుసేన్ జయ ప్రకాష్ అను వ్యక్తికి రిజిస్టర్ విక్రయము 19/12/2013 తేదిన చేసి విక్రయించారు. మరల సదరు జీలని బాషా మరియు అలీ మస్తాన్లు తమ తండ్రి నుండి గిఫ్ట్ డీడ్ 03/10/2015 తే. ద్వారా పొందిన Ac. 2.10 సెంట్లలో రెండు ఎకరాలు 14/11/2018 తేదీ న మా కక్షిదారునికి 20 లక్షల రూపాయలకు ధర నిర్ణయించి 4 లక్షల రూపాయిలు అడ్వాన్సు గా తీసుకొని సదరు షెడ్యూలు భూమిని మా కక్షిదారునికి స్వాధీన పరచి రిజిస్టర్ చేయుటకు అనుమతి ఇప్పించ వలసినదిగా సదరు జీలానీ బాషా మరియు అలీ మస్తాన్లు మదనపల్లె సీనియర్ సివిల్ జడి వారి కోర్టులో O.S.No. 23/2019 వేసి ఉన్నారు. షెడ్యూలు భూమి యొక్క విలువలు విపరీతముగా పెరుగుట చూసి సదరు జీలానీ బాషా మరియు అలీ మస్తాన్లు మా కక్షిదారునికి షెడ్యూలు భూమి ఇవ్వకూడదు అనే దురుదేశముతో మదనపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No. 700/2020 మరియు O.S.No. 603/2021 అను తప్పుడు దావాలు వేసినారు పై మూడు దావాలు కోర్టులలో పెండింగులో ఉన్నవి. సదరు షెడ్యూలు భూమి నాలుగు ఎకరాల పదిమూడు సెంట్లలో మా కక్షిదారునికి చెందిన నాలుగు ఎకరాలు మరియు జయప్రకాష్ కు అమ్మిన భూమి మొత్తము 4-02½ పోను మిగిలిన 0.10½ మీద మాత్రమే సదరు జీలానీ బాషా, అలీ మస్తాన్, సాదిక్ అలీ మరియు వారి తల్లి షంషాద్ బేగం మరియు వారి అక్క చెల్లెళ్లకు హక్కు కలదు ఇంతకు మించి భూమి అమ్ముటకు వీరికి ఎలాంటి హక్కు లేదు. పై తెలిపిన వీరు ఈ నిజాలను దాచి మోసపూరితముగా షెడ్యూలు భూమిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నారు. ఎవరైనా షెడ్యూలు భూమి పై ఎలాంటి క్రయ విక్రయాలు, లావా దేవీలు జరిపిన యడల దానికి వారే బాధ్యుల గుదురు అని ఇందుమూలముగా హెచ్చ రించడం అయినది.

**షెడ్యూలు**

అన్నమయ్య జిల్లా (పూర్వం చిత్తూర్ జిల్లా), మదనపల్లె సబ్-జిల్లా, మదనపల్లె మండల్, బండ మీద కమ్మ పల్లి గ్రామం.
సర్వే నెం.536/1-B - Ac.4.00 cts.

గుండ్లూరి హుసేన్ పీర్
S/o మఖ్బూల్ సాహెబ్
9440168807

అహ్మద్ నజీరుద్దీన్ షేక్
న్యాయవాది, మదనపల్లి


# సిఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి : 'మేడా'

**ప్రజాశక్తి - వీరబల్లి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

జగనన్నతనే సంక్షేమాభివృద్ధి అని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అన్నారు. సోమవారం డి.రాచపల్లి సర్పంచ్ నాగులమ్మ ఆధ్వర్యంలో, వంగిమళ్ళ సర్పంచ్ సరస్వతమ్మ ఆధ్వర్యంలో సచివాలయాల పరిధిలో ఎపికి వై నీడ్ జగన్ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరై పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి ఎగరవేశారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల అభివృద్ధిని వివరించి బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంతకం పెట్టిన క్షణం నుంచి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు పెట్టి ప్రజలను మోసం చేసిందన్నారు. అనంతరం పెద్దివీడు పంచాయతీలో నూతనంగా నిర్మించిన జగనన్న పాల వెల్లువ, మహిళా సహకార డ్రైయిరీని ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, జడ్‌పిటిసి శివరాం గౌడ్, ఎంపిడిఓ మల్లీశ్వరి, మండల వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి, వి.ఆర్ విద్యాసంస్థ అధినేత వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, పార్టీ నాయకులతో వీరబల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ తులసీరామ్, ఎస్ఐ చంద్రమోహన్ పోలీస్ సిబ్బంది చూసుకున్నారు. పశు ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. రవి, గోపీనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు వంగిమళ్ళ మధుసూదన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, ఎంపిటిసి నాగులయ్య, ప్రతాప్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, వైసిపి నాయకులు, మండల ఆయా శాఖ అధికారులు, వెటర్నరీ డిడి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపు :** నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. పుత్తవాండ్లపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగిరి శ్రీనివాసులురెడ్డి రూ.2.5లక్షల ఆర్థిక సాయంతో ప్రధాన రహదారుల్లో పోలీసులు ఏర్పాటు చేసిన తొమ్మిది సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. దాత కుల్లాయిరెడ్డిని రాయచోటి రూరల్ సిఐ తులసిరామ్, ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, గాలివీటి వీరనాగి రెడ్డి, విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివరాం, ఎస్ఐ చంద్రమోహన్, నాగూర్‌రెడ్డి, తాటిగుంటపల్లి, ఎంపిటిసి పురుషోత్తమరెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు. **రామాపురం :** రాష్ట్రం బాగుండాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని సరస్వతిపల్లె గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఎపికి సిఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి వైసిపి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, జడ్‌పిటిసి మాస్ అన్న వెంకటరమణ, హౌసింగ్ ఎఇ, ఎలక్ట్రిసిటీ ఎఇ సర్పంచ్ మునీర్, చాంద్, చంద్ర ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి ఉషారాణి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందలూరు :** సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు ఏపీకి జగన్ కావాలని రాష్ట్రంలో ప్రతి పేదవాని మొహంలో చిరునవ్వు అలాగే కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలని ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆడపూరు గ్రామపంచాయతీ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి అంటే అనే కార్యక్రమాన్ని సర్పంచ్ నందలూరు చైతన్య భారతి అధ్యక్షతన ఎంపీపీ మేడ విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, జెసిఎస్ కన్వీనర్ కరిముల్లా ఖాన్, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు నందులూరు భాస్కర్ రెడ్డి, గాదిరాజు శ్రీనివాసరాజు, గడికోట వెంకట సుబ్బారెడ్డి, ఆర్ముగం విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎంపిపి



మదనపల్లె : బహుమతులు పొందిన విద్యార్థులతో నాయకులు, అధికారులు

**ప్రజాశక్తి-మదనపల్లె**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంపిపి దస్తగిరి అన్నారు. కురబలకోట శాఖ56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో చైర్ పర్సన్ మధుబాల ఆదేశాలు మేరకు వివిధ రకాల ఆటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివి తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ దిలీప్ కుమార్, జడ్‌పిటిసి జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచి రజిని రాజశేఖర్, కన్వీనర్ హరినాథ్‌రెడ్డి, జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయులు ఎం.నాగమణి, గ్రంథాలయ సిబ్బంది ఎ.పద్మావతమ్మ, ప్రజలు, విద్యార్థులకు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** విద్యార్థులు నిరుద్యోగ యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ తోట శివ సాయి అన్నారు. శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, సర్పంచ్ శివయ్య, పట్టణ కన్వీనర్ రమేష్, ఎపి టూరిజం డైరెక్టర్ మండల నాగేంద్ర, ఎంపిటిసి రౌఫ్‌బాషా, ఆంజనేయులు, ఉపాధ్యాయులు ప్రసన్న కుమారి, భారతీదేవి, మందపాటి శంకరయ్య విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్య శర్మ చేతుల మీదుగా విద్యార్థులకు వివిధ రకాల వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. 150 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. **పీలేరు:** "చిరిగిన చొక్కా అయినావేసుకో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో" ఆది నీ జీవితాన్ని మారుస్తుందన్న గురుజాడ సందేశాన్ని ప్రతి విద్యార్థీ అనుసరించాలని ఎంఇఒ లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సీనియర్ ఆంగ్ల భాషోపాధ్యాయుడు పి.ప్యారూఖాన్ అధ్యక్షతన వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్రిజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదనం చేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచపల్లి సురేంద్రనాథ్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయుడు భాస్కర్, నరసింహులు జర్నలిస్టులు పఠాన్ జాకీర్ హుస్సేన్, మల్లెల జాకీర్ హుస్సేన్, జలకనూరి మురళీధర్ రాజు, తెలుగు భాషా అధ్యక్షులు మురళీధర్ రాజు, పుస్తక నిక్షిప్త గ్రంథాలయ అధికారిణి పి.మంజుల, సహాయకులు ఎస్.పాతిమాబి, విద్యార్థులు పాల్గొన్నారు. **నందలూరు:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఇఒ నాగయ్య, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ పేర్కొన్నారు. వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి రవిశంకర్ రాజు,జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రోఫ్ భాష, ఉపాధ్యాయులు కృపానందం, లక్ష్మీనారాయణ, అన్నమాచార్య, గౌతమ్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలకడ:** గ్రంథాలయ వారోత్సవాలు ముగిసినట్లు శాఖ గ్రంథాలయ అధికారి అమరనాథ తెలిపారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసర రచన, వకృత్వ, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ మునీంద్రనాయక్, ప్రధానోపాధ్యాయులు సరస్వతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** గ్రంథాలయ శాఖ అధికారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వారోత్సవాల ముగింపు సభ, బహుమతి ప్రధానోత్సవం స్థానిక నలంద హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచనలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ ఎఎస్.బాల సుబ్రమణ్యం ప్రదానం చేశారు. కార్యక్రమంలో రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **గాలివీడు :** గ్రంథాలయ వార్షికోత్సవం ముగింపు వేడుకలు స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ రామచంద్రానాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు వైస్ ఎంపిపి యధుభూషణ్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిదేవమ్మ, బాలికల హైస్కూల్ హెచ్‌ఎం దుర్గేశ్వర రాజు, వైస్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న , ఉపాధ్యాయులు నిర్మలాదేవి. ఫైరోజా పాల్గొన్నారు.



గాలివీడు : విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎంపిపి యధుభూషణ్‌రెడ్డి

## నిబంధనలు పాటించకుంటే చర్యలు

**ప్రజాశక్తి-నిమ్మనపల్లె**

ప్రయివేట్ ప్యాసింజర్ వాహన యజమానులు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల పరిధిలో తిరుగుతున్న ప్రయివేట్ ప్యాసింజర్ వాహన యజమానులు డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని రాచవేటివారి పల్లె పంచాయతీ దిగువమాచిరెడ్డిగారి పల్లె చెరువు కట్టపై ఆటోను మినీ బస్సు ఢీకొని ఒక మహిళ చనిపోవడంతో పాటు ఆరుగురు గాయపడడంతో, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ప్రయివేట్ వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. డ్రైవర్ల లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓవర్ లోడ్‌తో మినీ బస్సులు, ఆటోలు రోడ్డుపై కనిపిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాల పరిమితి కాలం మించకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆటో డ్రైవర్లు వాహన ధ్రువపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. నిర్లక్ష్య పూరితంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు కారణమైతే ఉపేక్షించేది లేదన్నారు. ప్రైవేట్ వాహనాల యజమానులు డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త బోట్లు ఏర్పాటు చేయాలి : జనసేన

**ప్రజాశక్తి-ములకలచెరువు**

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్నిప్రమాదంలో బోట్లు కాలిపోయిన బోట్లు యాజమానులకు ప్రభుత్వం వెంటనే కొత్తబోట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ సాయినాథ్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో సుమారు 40 బోట్లు దగ్ధం కావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో బోట్లు కాలిపోయిన వారికి తక్షణమే బోట్లు మరమ్మత్తులకు పూర్తి బాధ్యత చేపట్టాలన్నారు. ప్రభుత్వ భద్రత విషయంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఈ ప్రమాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం భద్రత వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PILER**

**S.O.P.No. 03 of 2023**

1. Kuppam Hema Reddy
2. Kuppam Sandhya Reddy
3. Kuppam Sravani

Petitioners 1 to 3 are represented by their Special Power of Attorney Peddamallu Raja Gopal Reddy. **...Petitioners**

**Vs**

1. State Bank of India, Vayalpad Branch, represented by the Branch manager,
2. Indian Bank, Vayalpad Branch, represented by the Branch Manager,

**...Respondents**

**జనరల్ నోటీసు**

పై కనిన S.O.P.No. 03 of 2023 నందు పిటిషనర్ల తల్లిదండ్రులైన కుప్పం సహదేవరెడ్డి మరియు పి.వి.రమణమ్మ గారు క్రింద షెడ్యూలులో కనబరచిన ఆస్తి విషయమై వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయమని పిటిషనర్లు పై కోర్టు నందు కోరి ఉన్నారు. ఈ విషయమై ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో, తేది: 15.12.2023న ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టు ఎదుట హాజరై వారి యొక్క అభ్యంతరములు తెలుపవలెను. అట్లు లేని యెడల సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిపై పిటిసనర్లకు వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయబడును.

**SCHEDULE**

1. To withdraw an amount of Rs.14,242/- with subsequent interest lying in the SB account No:1250 011312, State Bank of India, Vayalpad Branch.
2. To Operate locker in State Bank of India, Vayalpad Branch bearing No:56 issued to K.Sahadeva Reddy.
3. To operate the locker in Indian Bank, Vayalpad Branch bearing No:30/2 issued to K.Sahadeva Reddy jopintly operated by K.sahadeva Reddy and his wife P.V.Ramanamma and their daughter K.Sandhya Reddy.

**//By Order of the Court//**
**P.V.RAMANA REDDY**
**Advocate, PILER.**

**మహారాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No. 223/2021**

శ్రీమతి ఎమ్.ఈశ్వరమ్మ. **...వాది**

**Vs**

శ్రీ ఎమ్.సుబ్బారెడ్డి. **...ప్రతివాది**

ప్రతివాదికి దావా సమను

M.Subba Reddy, S/o Chengal Reddy, r/at Indiramma Colony, H/o Doddipalli, Piler Post & Mandal, Annamayya District.

యీ దావాలో పరిహారం నిమిత్తం నీ మీద దావా చేసి యుండుటవలన స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని, అట్లే అన్ని ప్రశ్నలకు ఉత్తరపు చెప్పగూడిన కూడా వచ్చే ఏదో ఒక మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు 28-11-2023 తేదీన 10-30 గంటలకు యీ కోర్టులో మాజరగుటకున్న మరియు ఈ సమనుతో పంపిన ప్లెయింటు కాపి ననుసరించి ఆ రోజున మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పు రిటెన్ స్టేటుమెంట్ ఈ సమను ముట్టిన 30 రోజులలోగా దాఖలు చేయుటకున్న, మరియు ఆరోజున మీరు ఆధారపడనటు వంటిన్ని, మీ ఆధీనములో నున్నటువంటిన్నీ మీ ప్రతివాదమునకు గానీ, మినహాయింపు వాదనకు గాని Counter Claimగానీ అవసరమైన సమస్త దస్తావేజులు దాఖలు చేయుటకున్నూ, మరియు మీ ఆధీనములో నున్నను, లేకున్నను మీరు మీ ప్రతివాదన మినహాయింపు Counter Claimలకు ఆధారపడు సమస్త దస్తావేజుల జాబితాలో మీ రిటెన్ స్టేట్మెంటుకు అనుబంధముగా, చేర్చుటకు, ఆదేశం చటమైనది. పై చెప్పబడ్డ దినమందు నీవు హాజరుగాకుండా తప్పిపోయే యెడల నీ పరోక్షమందు ఆ వాజ్యమును విమర్శ చేసి తర్మానించటమగునని మీరు తెలుసుకోవలసినది.

**//By Order of Court//**
**C.VENKATA RAMANA REDDY,** B.Com.,B.L.,
న్యాయవాది,
పీలేరు.

**మహారాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A.No.564/2021**
**O.S.No. 223/2021**

శ్రీమతి ఎమ్.ఈశ్వరమ్మ. **...పిటిషనర్/వాది**

**Vs**

శ్రీ ఎమ్.సుబ్బారెడ్డి. **...రెస్పాండెంట్/ప్రతివాది**

రెస్పాండెంట్/ ప్రతివాదికి నోటీసు

రెస్పాండెంట్/ ప్రతివాది:
M.Subba Reddy, S/o Chengal Reddy, r/at Indiramma Colony, H/o Doddipalli, Piler Post & Mandal, Annamayya District.

పై కనిన వాది దాఖలు చేసిన పై పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై తేది: 28-11-2023న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టు నందు తేది: 28-11-2023న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

**//By Court Order//**
**C.VENKATA RAMANA REDDY,** B.Com.,B.L.,
న్యాయవాది,
పీలేరు.




సిసి కెమెరాలను పరిశీలిస్తున్న వైఎస్ ఎంపిపి, ఉప సర్పంచ్, సిఐ

## రూ.7 లక్షలతో సిసి కెమెరాలు ఏర్పాటు

**ప్రజాశక్తి-రైల్వేకోడూరు**

పట్టణంలో రూ.ఏడు లక్షల వ్యయంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు స్థానిక సిఐ టి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి సాహకారంతో ఈ సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా పట్టణంలో ఎలాంటి నేరాలు జరగకుండా చూసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. పట్టణంలోకి వాహనాల రాకపోకలను నూతన వ్యక్తుల కదలికలను పసిగట్టి, నేరాలు అదుపు చేసేందుకు ఈ సిసి కెమెరాలు దోహదపడతాయన్నారు. సోమవారం వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయితో కలిసి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సిసి కెమెరాలు పనితీరును సిఐ మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు.

## కులగణన సర్వే పక్కాగా చేయండి : డిఎల్‌పిఒ

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టబోతున్న కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మదనపల్లి డిఎల్‌పిఒ లక్ష్మీపతి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శేషగిరిరావు, తహశీల్దార్ మంజులతో కలిసి పంచాయతీ కార్యదర్శుల, వీఆర్వోలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఈనెల 27 నుంచి ప్రారంభమై వారం రోజులపాటు కులగణన సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. సర్వే కార్యక్రమానికి ప్రతి క్లస్టర్‌కు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక బృందం ప్రతి ఇంటిని సందర్శించి వారి పూర్తి వివరాలను సేకరించి వాలంటీర్ యాప్‌లో పొందుపరచాలన్నారు. ఈ సర్వేలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ విద్యా సంక్షేమ సహాయకులు, వాలంటీర్లతో పాటు పాల్గొంటారని తెలిపారు. వలస వెళ్లిన ప్రజలకు కూడా వాలంటీర్లు కులగణన సర్వేపై సమాచారాన్ని అందించి సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **కలకడ:** కులగణనపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు కుల గణన సర్వేపై సచివాలయం కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని సచివాలయంలో పనిచేస్తున్న కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

## బేస్‌బాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థిని నికిత, ఇంటర్ రెండవ సంవత్సరం సిఇసి చదువుతున్న మోహన్ సాయి విద్యార్థులు జాతీయ స్థాయి బేస్ బాల్ జట్టులో స్థానం దక్కించుకున్నారని పీడీ నీలకంఠరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరులో జరిగిన అండర్ 19 ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ బాలికల విభాగంలో కడప జట్టు మొదటి స్థానం సాధించగా బాలుర విభాగంలో రెండవ స్థానం దక్కించుకుందని తెలిపారు. జాతీయ బేస్‌బాల్ జట్టుకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు త్వరలో జరిగే చత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని బిలాస్పూర్‌లో జరిగే జాతీయ స్థాయి బేస్ బాల్ జట్టులో పాల్గొంటారన్నారు. గుంటూరు జిల్లా బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని రోహిత్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ జట్టులో చోటు సంపాదించారన్నారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాడన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు పెరిగిన ఆదరణ

**ప్రజాశక్తి-పీలేరు**

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతుంది. పీలేరులో ప్రకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది తమ సొంత పొలాల్లో పండించిన కూరగాయలను సోమవారం పీలేరు వెలుగు కార్యాలయంలో అమ్మకానికి ఉంచారు. జిల్లాలోని ప్రతి మండలంలోనూ సోమవారాల్లో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది తమ పొలాల్లో పండించిన కూరగాయలను అమ్మకానికి ఉంచాలని ఆదేశించారు. ఈ క్రమంలో పీలేరులో వెలుగు కార్యాలయంలో ఉంచిన స్టాల్లో వినియోగదారులు కూరగాయలను ఒక్క గంటలోనే కొనుగోళ్ల పూర్తి చేయడం మంచి శుభ పరిణామమని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజరు రామకృష్ణరాజు అన్నారు. అవసరమైతే ప్రతిరోజూ కూరగాయల స్టాల్ కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం లక్ష్మణ్ రెడ్డి, పీలేరు మాస్టర్ ట్రైనర్ సుధారాణి, మార్కెటింగ్ విభాగం అధికారులు మునీర, పవన్, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషావలి పాల్గొన్నారు.

## కిషోర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

**ప్రజాశక్తి-వాల్మీకిపురం**

అబద్దాలతో ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి ప్రయత్నిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డికి రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాసిరకం మద్యం, పీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి విషయమై కిషోర్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం ఏరులై పారడానికి ఆద్యుడు, కారకుడు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడే అన్నారు. గతంలో రాష్ట్రంలో నాలుగు మద్యం డిస్టలరీలు మాత్రమే ఉండగా, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో నాలుగు కొత్త డిస్టలరీలకు అనుమతి ఇవ్వగా, 12 డిస్టలరీలకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, సిఎం జగన్మోహన్ రెడ్డికి విన్నవించి, ఆసుపత్రుల అభివృద్ధి అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో నాయకులు నీళ్లభాస్కర్, నరసింహులు, రాయుడు, ఆనంద, రవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# క్రైం కార్నర్

## రైలు కింద పడి యువకుడు మృతి

**ప్రజాశక్తి - గాలివీడు**

పట్టణంలోని నజురుల్లాఖాన్ వీధికి చెందిన పటాన్ గౌస్ మోదిన్ రెండో కుమారుడు పటాన్ ఖాదర్‌ఖాన్(29) ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతిచెందాడు. వివరాలు.. మృతుడు నాలుగు రోజుల కిందట ఇంట్లో ఘర్షణ పడి ముంబాయికి వెళ్లారు. తల్లి అనారోగ్యంగా ఉందని తెలుసుకుని ఆదివారం ముంబాయి నుంచి కడపకు రైలులో బయలు దేరాడు. మార్గమధ్యలో రైలు వాకిలి వద్ద అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సోమవారం ఉదయం రైల్వే పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఐదుగురు జూదరుల అరెస్టు

**ప్రజాశక్తి -నిమ్మనపల్లె**

జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వెంగంవా పల్లె పంచాయతీ సైదాపేట గ్రామ సమీపంలో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2,490 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.